ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది 21.03.2025 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. బాలికలు విద్యలో రాణించి, మెరుగైన సమాజ నిర్మాణానికి దోహదపడాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.
2. అమెరికా ఎగుమతులపై భారత్ సుంకాలను గణనీయంగా తగ్గిస్తుందని ఆశిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు.
3. ఏకీకృత పెన్షన్ విధానం (యుపిఎస్) అమలు కోసం పెన్షన్ నిధుల నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ – PFRDA తాజా నిబంధనలు విడుదల చేసింది.
4. స్విట్జర్లాండ్‌లోని బాసెల్‌లో జరుగుతున్న స్విస్ ఓపెన్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్ బ్యాడ్మింటన్‌లో భారత్ కు చెందిన శంకర్ సుబ్రమణియన్ క్వార్టర్ ఫైనల్స్ కు చేరుకున్నారు.

----------------------------

**PM-BAVALIYALI DHAM**

బాలికలు విద్యలో రాణించి, మెరుగైన సమాజ నిర్మాణానికి దోహదపడాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. గుజరాత్‌లోని భర్వాద్ సమాజ్‌కు సంబంధించిన "బవలియాలి ధామ్" కార్యక్రమంలో వీడియో సందేశం ద్వారా మోదీ

– సమిష్టి కృషి గురించి వివరిస్తూ.... ఎర్రకోట నుండి సబ్ కా ప్రయాస్" దేశానికి గొప్ప బలమని తాను చెప్పిన మాటలను పునరుద్ఘాటించారు. భర్వాద్ సమాజం చేస్తున్న సేవ పట్ల చూపిస్తున్న అంకితభావం, ప్రకృతి పట్ల ప్రేమ, గో రక్షణ పట్ల నిబద్ధతను మోదీ ప్రశంసించారు. పశువులకు వచ్చే వ్యాధులను నివారించేందుకు వాటికి క్రమం తప్పకుండా టీకాలు వేయించాలన్నారు. పశువుల పెంపకందారుల కోసం - కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టడం గురించి కూడా మోదీ ప్రస్తావించారు. దీనివల్ల వారు తమ వ్యాపారాలను విస్తరించడానికి తక్కువ వడ్డీలకు రుణాలను పొందగలుగుతారన్నారు.

**NSD**

--------------------------------

**Trump**

అమెరికా ఎగుమతులపై భారత్ సుంకాలను గణనీయంగా తగ్గిస్తుందని ఆశిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఓ వార్త ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.... భారత్ తో తాను సత్సంబంధాలు కలిగి ఉన్నారని పేర్కొన్నారు. ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలను విధించడానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. భారత్ మధ్య ప్రాచ్య యూరప్ ఆర్థిక కారిడార్ IMEC పై ట్రంప్ స్పందిస్తూ.... అన్యాయమైన వాణిజ్య పద్ధతుల ద్వారా అమెరికాకు హాని కలిగించే ప్రయత్నాలను ఎదుర్కోవడానికి ఐక్యంగా ఉన్న అద్భుతమైన దేశాల సహకారం అని అభివర్ణించారు. కాగా గత ఏడాది న్యూఢిల్లీలో జరిగిన G 20 శిఖరాగ్ర సదస్సు లో IMEC ను ప్రతిపాదించారు. ఈ ప్రాజెక్టు కోసం భారత్ తో సహా అమెరికా సౌదీ

అరేబియా యూరోపియన్ యూనియన్ ఒక అవగాహన ఒప్పందం పై సంతకం చేశాయి.

**NSD**

--------------------------------

**GOYAL – NASSCOM**

సేవల రంగంలో 450 బిలియన్ డాలర్ల ఎగుమతి లక్ష్యాన్ని సాధించడానికి ప్రభుత్వం, ఐటీ రంగాలు సమిష్టిగా కృషి చేయాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ చెప్పారు. న్యూఢిల్లీలో జరిగిన నాస్కామ్ గ్లోబల్ కాన్ఫ్లూయెన్స్ 2025 ప్రారంభ సమావేశంలో ప్రసంగిస్తూ గోయల్... 2025-26లో భారతదేశ సేవల ఎగుమతులు - వస్తువుల ఎగుమతులను అధిగమించడంలో ఐటీ ముందంజలో ఉంటుందన్న విశ్వాసాన్ని మంత్రి వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం సేవల ఎగుమతులు 380 బిలియన్ డాలర్ల నుండి 385 బిలియన్ డాలర్లకు చేరుకుంటాయని, ఇది ప్రపంచంలో భారతదేశ ఉనికిని మరింత పటిష్టం చేస్తుందని గోయల్ అన్నారు.

**------------ బైట్ – గోయల్** -----------

**NSD**

--------------------------------

**Govt UPS**

ఏకీకృత పెన్షన్ విధానం యుపిఎస్ అమలు కోసం పెన్షన్ నిధుల నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ PFRDA తాజా నిబంధనలు విడుదల చేసింది. ఈ ఏడాది జనవరిలో జాతీయ పెన్షన్ విధానం NPS పొందుతున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల

కోసం భారత ప్రభుత్వం ఆమోదించిన యుపిఎస్ విధానాన్ని అనుసరిస్తూ ఈ నిబంధనలు జారీ చేసింది. కాగా ఈ నిబంధనలు వచ్చే నెల ఒకటవ తేదీ నుంచి అమల్లోకి వస్తాయి. ఈ మేరకు మూడు విభాగాలుగా చేర్చిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నమోదుకు ఈ నిబంధనలు వీలు కల్పిస్తాయి. మొదటి విభాగంలో ఈ ఏడాది ఏప్రిల్ ఒకటవ తేదీ లోపు  జాతీయ పెన్షన్ విధానం పొందుతున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉండగా, ఈ ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నా లేదా ఆ తర్వాత విధుల్లో చేరే కొత్త కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు రెండో విభాగంలో ఉంటారు. మూడవ విభాగంలో ఎన్పీఎస్ లో భాగమై మార్చి 31వ తేదీ నా లేదా అంతకుముందు సాధారణ పదవి విరమణ కానీ స్వచ్ఛంద పదవి విరమణ ద్వారా పదవి విరమణ చేసి, UPS విధానానికి అర్హులైన వారు ఉంటారు.

**NSD**

--------------------------------

**SHIVRAJ - AGRICULTURE**

రైతుల సంక్షేమం కోసం చేసే పనులను ముందుకు తీసుకెళ్లడానికి పార్లమెంటులో వ్యవసాయంపై చర్చకు సహకరించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రతిపక్ష పార్టీలను కోరారు. పార్లమెంటు వెలుపల విలేకరులతో మాట్లాడుతూ... పార్లమెంటులో రైతుల సమస్యలపై చర్చించడానికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని, రైతుల సంక్షేమమే మోదీ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని చౌహాన్ అన్నారు.

**NSD**

-------------------------------

**LONDON AIRPORT-FIRE**

లండన్ లో హెత్రో విమానాశ్రయంలో విద్యుత్ సబ్ స్టేషన్ లో భారీ అగ్ని ప్రమాదం సంభవించిన నేపథ్యంలో 24 గంటల పాటు విమానాశ్రయాన్ని మూసి వేశారు. ఈ అగ్ని ప్రమాదంతో 16 వేల గృహాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ప్రపంచంలోని అత్యంత రద్దీ విమానాశ్రయాల్లో ఒకటైన హెత్రో విమానాశ్రయంలో కార్యకలాపాలు స్తంభించాయి. ప్రయాణాలు అస్తవ్యస్తం అయ్యాయి. మరిన్ని వివరాల కోసం సంబంధిత విమానయాన సంస్థను సంప్రదించాలని విమానాశ్రయ ప్రాధికార సంస్థ ఈ ఉదయం సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొంది.

**NSD**

--------------------------------

**బ్రేక్**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

------------------

**TN-MEETING**

లోక్ సభ, శాసన సభ నియోజకవర్గాల సమిచిత పునర్ విభజన పై మొదటి సమావేశం రేపు చెన్నైలో జరుగుతుంది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ నేతృత్వంలో జరిగే ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్ణాటక, తెలంగాణ, ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లోని వివిధ పార్టీల రాజకీయ ప్రతినిధులు, నాయకులు

హాజరవుతారు. ఈ మొదటి సమావేశంలో సమాఖ్యవాదం, డీలిమిటేషన్ సమస్యలు సహా వివిధ అంశాలపై చర్చించనున్నారు.

**NSD**

---------------------------------

**IOC PRESIDENT**

అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (IOC) అధ్యక్షురాలిగా జింబాబ్వేకు చెందిన క్రిస్టీ కోవెంట్రీ ఎన్నికయ్యారు. IOC చరిత్రలో ఎన్నికైన తొలి మహిళా అధ్యక్షురాలిగా నిలిచారు. జింబాబ్వేకు చెందిన ఈ 41 ఏళ్ల క్రిస్టీ కోవెంట్రీ నిన్న గ్రీస్‌లోని కోస్టా నవరినోలో జరిగిన 144వ IOC సెషన్‌లో అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. మొదటి రౌండ్‌లో పోలైన 97 ఓట్లలో ఆమెకు 49 ఓట్లు వచ్చాయి. జూన్ 23 తర్వాత అధికారికంగా 12 సంవత్సరాల పదవీకాలం ముగియనున్న తొమ్మిదవ IOC అధ్యక్షుడు థామస్ బాచ్ స్థానంలో కోవెంట్రీ పదవీ బాధ్యతలు చేపడతారు. ఐఓసికి మొదటి మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికైన కిర్స్టీ కోవెంట్రీని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ICC) చైర్మన్ జై షా అభినందించారు.

**-------------- బైట్ క్రిస్టీ కోవెంట్రీ -------------**

**NSD**

---------------------------------

**ZELENSKY - RUSSIA UKRAINE MEET**

ఉక్రెయిన్, రష్యా ప్రతినిధులు సౌదీ అరేబియాలో వచ్చే సోమవారం రోజు అమెరికన్ దేశ ప్రతినిధులతో సమావేశమవుతారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్ స్కీ తెలిపారు. నార్వేలోని ఓస్లోలో నిన్న జరిగిన విలేకరుల సమావేశంలో జెలెన్

స్కీ మాట్లాడుతూ... అమెరికాతో దౌత్య చర్చలకు ఉక్రెయిన్ కట్టుబడి ఉందని జెలెన్ స్కీ  పునరుద్ఘాటించారు. అయితే కాల్పుల విరమణకు రష్యా అంగీకరించడంపై జెలెన్ స్కీ సందేహం వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలోనార్వే ప్రధాన మంత్రి జోనాస్ గహర్ స్టోర్ మాట్లాడుతూ... కాల్పుల విరమణ చర్చల్లో ఉక్రెయిన్ అంగీకరించాలని ఉక్రెయిన్ భవిష్యత్ కోసం యూరోపియన్ నాయకుల సూచనలు, అభిప్రాయాలు కీలకమని జోనాస్ అభిప్రాయపడ్డారు.

**NSD**

--------------------------------

**REV. VAISHNAW-AWARDS**

ఉత్పాదక రంగంలో దేశాన్ని పటిష్టపరిచేలా కృషి చేయాలని ఎలక్ట్రానిక్స్, ఐటి శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన ఇండియన్ వెబ్ బ్రౌజర్ డెవలప్‌మెంట్ ఛాలెంజ్ చిప్స్ టు స్టార్టప్ ప్రోగ్రామ్ అవార్డు ప్రదానోత్సవంలో మాట్లాడుతూ మంత్రి... భారతదేశం 282 బిలియన్ డాలర్లకు పైగా ఆదాయంతో బలమైన ఐటి రంగాన్ని కలిగి ఉందని అన్నారు. ప్రభుత్వం అంకుర పరిశ్రమల ఉత్పత్తులను అభివృద్ధి చేయడానికి విద్యాసంస్థలను ప్రోత్సహిస్తోందని, భారతదేశాన్ని - ఉత్పాదక దేశంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఇప్పుడు ప్రభుత్వం ముందుకు వెళుతుందని అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు.

**--------------- బైట్ అశ్విని వైష్ణవ్ ------------**

**NSD**

--------------------------------

**REV. SWISS OPEN BADMINTON**

స్విట్జర్లాండ్‌లోని బాసెల్‌లో జరుగుతున్న స్విస్ ఓపెన్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్ బ్యాడ్మింటన్‌లో భారత్ కు చెందిన శంకర్ సుబ్రమణియన్ క్వార్టర్ ఫైనల్స్ కు చేరుకున్నారు. ప్రపంచంలో 64వ ర్యాంకర్ అయిన సుబ్రమణియన్, డెన్మార్క్‌కు చెందిన ఆండర్స్ ఆంటోన్సెన్‌ను 18-21, 21-12, 21-5 తేడాతో ఓడించారు.

**NSD**

---------------------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు సమాప్తం. తిరిగి ఈ మధ్యాహ్నం ఒంటి గంట 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

-------------------------

**Govt UPS**

The Pension Fund Regulatory and Development Authority (PFRDA) has notified regulations for operationalisation of the Unified Pension Scheme (UPS). This follows the UPS notification in January this year by the Government of India for Central Government Employees covered under NPS. The regulations will come into effect from 1st of next month. These Regulations enable enrolment of three categories of central government employees. The first category includes an existing central government employee in service as on 1st April 2025, who is covered under NPS while the second category includes new recruit in the central government services, who joins service on or after the 1st day of April 2025. The third category includes a central government employee who were part of the NPS and retired on or before March 31, 2025-whether through regular retirement, voluntary retirement, or retirement under Fundamental Rules 56(j) and is eligible for UPS.

**HIMANI RANA DP-II**
**21.03.2025**
**LONDON AIRPORT-FIRE**

In London, the Heathrow Airport is closed for 24 hours after a huge fire outbreak at a power substation. It led to a significant power outage and left over 16,000 homes without electricity. The power outage resulted in disrupting operations at one of the world's busiest airports and throwing the travel plans of hundreds of thousands into disarray.

In a social media post this morning, the airport authority advised the passengers not to travel and contact their respective airlines for further details. According to the local media, over 150 people have also been evacuated.

**NEELAM/NET/0948 HRS**

**SHUKLA MP-II 21.03.2025**
**ZELENSKY - RUSSIA UKRAINE MEET**

Ukrainian President Volodymyr Zelensky confirmed that Ukrainian and Russian representatives will meet their American counterparts respectively in Saudi Arabia on Monday. Addressing a press conference in Oslo, Norway yesterday, Zelensky reaffirmed Ukraine's commitment to diplomatic talks with the US while expressing skepticism about Russia's willingness to agree to a ceasefire. However, Zelensky added that Ukraine does not believe Russia will agree to a ceasefire.

During the press conference, Norwegian Prime Minister Jonas Gahr Store Store emphasised that Ukraine must have a place at the negotiating table in ceasefire discussions. He said that a strong European voice is important when discussing Ukraine's future.

**VISHNU/IANS/0818**

**SHUKLA MP-II 21.03.2025**
**TRUMP - TARIFFS ON INDIA**

US President Donald Trump has said that he expects India to significantly reduce tariffs. In an interview with a news channel, Trump said that he shares a good relationship with India. However, he emphasized that he would proceed with his plan to impose a reciprocal tariff rate starting April 2.

When asked about the India-Middle East-Europe Economic Corridor (IMEC), Trump described it as a collaboration of wonderful nations uniting to counter countries that seek to harm the U.S. through unfair trade practices.

The IMEC was proposed during the 2023 G20 Summit in New Delhi. Along with India and the United States, Saudi Arabia, the European Union, the United Arab Emirates, France, Germany, and Italy signed a Memorandum of Understanding for the project. The corridor would include both sea and land routes, connecting India to Italy via the Middle East, with aspirations to extend across the Atlantic to the United States.

**VISHNU/IANS/0746**

**SHUKLA MP-II 21.03.2025**

**REV. SWISS OPEN BADMINTON**

In badminton, India's Sankar Subramanian has stormed into the Men's Singles quarterfinals of the Swiss Open Championship in Basel, Switzerland. Subramanian, ranked 64th in the world, defeated the current World No. 2, Anders Antonsen of Denmark, 18-21, 21-12, 21-5. He will next take on Christo Popov of France in the quarterfinals today.

In Women's Doubles, India's Treesa Jolly and her partner Gayatri Gopichand have also entered the quarterfinals. The top Indian women's doubles pair secured a straight-game victory over Germany's Amelie Lehmann and Selin Hubsch, winning 21-12, 21-8. They will next face Hong Kong China's eighth-seeded pair, Yeung Nga Ting and Yeung Pui Lam, for a place in the semifinals today.

All other Indian players lost their pre-quarterfinal matches in their respective categories. In Men's Singles, ace shuttler Kidambi Srikanth suffered a meek defeat against China's World Number 6, Li Shi Feng, 15-21, 11-21. Meanwhile, compatriot Priyanshu Rajawat lost to France's Toma Popov, 15-21, 17-21. In Women's Singles, Anupama Upadhyaya faced a straight-game defeat against Indonesia's Putri Kusuma Wardani, 17-21, 19-21, while Isharani Baruah fell short against China's Han Qianxi, 19-21, 21-18, 18-21. In Mixed Doubles, the Indian pair of Sathish Karunakaran and Aadya Variyatth also lost to Taiwan's K. Liu and Y. Jheng, 14-21, 16-21.

**VISHNU/NET/0550**

**HIMANI RANA : SAPNA DP-I**

**21.03.2025**
**TN-MEETING**

The first meeting on Fair delimitation will be held tomorrow at Chennai. The meeting led by the DMK leader and Chief Minister M.K.Stalin will be attended by political representatives and leaders from various parties in Andhra Pradesh, Kerala, Karnataka, Telangana, Odisha and West Bengal. The first round of discussion will have several agendas including discussion on federalism and issues of delimitation.

**<><>JOY/CHENNAI/MAIL/1103 HRS**

**SHUKLA MP-II 21.03.2025**
**IOC PRESIDENT**

Zimbabwe's Kirsty Coventry has been elected as President of International Olympic Committee (IOC). She has become the first female President in IOC history. The 41-year-old Zimbabwean was elected at the 144th IOC Session in Costa Navarino, Greece yesterday. President-elect Coventry received 49 votes in the first round, exactly the number required for a majority from the 97 votes cast. Coventry will succeed the ninth IOC President, Thomas Bach, whose 12-year tenure will officially end after June 23.

International Cricket Council (ICC) chairman Jay Shah has congratulated Kirsty Coventry on becoming the first female president of the IOC. Mr Shah was present during the 144th IOC Session where Coventry was chosen as IOC President.

**CB/IANS/0431**

**HIMANI RANA DPP 21.03.2025**
**SHIVRAJ - AGRICULTURE**

Union Agriculture and Farmer Welfare Minister Shivraj Singh Chouhan has urged the opposition parties to allow discussion on Agriculture in Parliament so that the work for the welfare of farmers can be taken forward. Talking to reporters outside Parliament, Mr Chouhan said, the Union government is always ready to discuss the issues of farmers in the Parliament. He said, the welfare of farmers is the top priority of the Modi government.

**(Byte - Shivraj Singh Chouhan)**

**<><>DIPENDRA/1122**

**PM-BAVALIYALI DHAM**

Prime Minister Narendra Modi has underscored the need to develop villages as the first step toward building a Viksit Bharat. He said this during the programme of Bavaliyali Dham related to the Bharwad Samaj of Gujarat through video message. Mr Modi highlighted the importance of collective efforts, reiterating his statement from the Red Fort about "Sabka Prayas" being the nation's greatest strength.

**[(null) - NEW - 0815- PM- VIKSIT BHARAT - ]**

Mr. Modi emphasised on the importance of education for empowering the community through modernity as the way forward. The Prime Minister urged the community's children, especially daughters, to excel academically and contribute to a stronger society.

**REV. VAISHNAW-AWARDS**

Electronics and IT Minister Ashwini Vaishnaw emphasized that India has been great in the service sector and now it must also strive to become a product nation. Speaking at the Indian Web Browser Development Challenge and Chips to Startup Programme award ceremony in New Delhi this evening, **Mr. Vaishnaw said, India has a strong IT sector with revenues more than 282 billion dollars and the focus so far was on services. He said, Government of India is promoting start-ups, academia to develop software products and the goal is to develop India into a product nation. The Minister** highlighted a shift from the traditional approach-where only select government institutions led development-to a collaborative model. He noted that today, academia, startups, students, and researchers are coming together to drive innovation and create new solutions. **He said, Government threw open the challenge to develop indigenous browser and academia, startups, students, researchers responded enthusiastically. Mr Vaishnaw said, advantages of India's own browser, will be security of the data, it will be compliant with Data Protection Act. data of Indian citizens will be India only and this browser will be compatible with iOS, Windows and Android. He said, developing browser is**

**the first concrete step towards building entire Indian concrete stack soon.** He said, the solutions have to come from all aspects of the industry and all talented people must join hands together and bring the solutions.

**GOYAL - NASSCOM**

Minister of Commerce and Industry, Piyush Goyal has called for a collective commitment from the government and the IT sector to achieve a 450 billion dollars services export target. Addressing the inaugural session of NASSCOM Global Confluence 2025 in New Delhi, the Minister expressed confidence that in 2025-26, India's services exports could surpass merchandise exports, with IT at the forefront. Mr Goyal added that services exports are expected to reach between 380 billion dollars and 385 billion dollars this year, further solidifying India's global presence. He also recognised the rapid growth of MSMEs in IT, tourism, business accounting, and financial services and emphasized the sector's high job creation potential. Mr Goyal further stressed the need to attract Global Capability Centers (GCCs) to India, leveraging the country's vast talent pool.